నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.. 76 పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- ప్రొఫెసర్లు: 21
- అసోసియేట్ ప్రొఫెసర్లు: 33
- అసిస్టెంట్ ప్రొఫెసర్లు: 17

విభాగాలు: సైన్సెస్, హ్యూమానిటీస్, ఎకనామిక్స్, సోషల్ సైన్సెస్, ఆర్ట్స్ అండ్ కమ్యూనికేషన్, మేనేజ్‌మెంట్ స్టడీస్.

అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ, నెట్/ స్లెట్/ సెట్ ఉత్తీర్ణతతో పాటు బోధన/ పరిశోధనానుభవం.

వయసు: 65 సంవత్సరాలు మించకూడదు.

జీత భత్యాలు: నెలకు ప్రొఫెసర్‌కు రూ.1,44,200 నుంచి రూ.2,18,200; అసోసియేట్ ప్రొఫెసర్‌కు రూ.1,31,400 నుంచి రూ.2,17,100; అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.57,700 నుంచి రూ.1,82,400.

ఎంపిక: అభ్యర్థి అకడమిక్ రికార్డు, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.

దరఖాస్తుకు చివరి తేదీ: 31/05/2023.

దరఖాస్తు హార్డ్‌కాపీకి చివరి తేదీ: 09/06/2023.

వెబ్‌సైట్: https://uohyd.ac.in/

బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేనేజర్ కొలువులు

బ్యాంక్ ఆఫ్ బరోడా.. ఎంఎస్ఎంఈ, ట్రాక్టర్ లోన్ విభాగంలో ఒప్పంద ప్రాతిపదికన 87 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. జోనల్ సేల్స్ మేనేజర్- ఎంఎస్ఎంఈ బిజినెస్
2. జోనల్ సేల్స్ మేనేజర్- ఎంఎస్ఎంఈ- సీవీ/సీఎంఈ
3. రీజినల్ సేల్స్ మేనేజర్ (ట్రాక్టర్ లోన్)
4. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎంఈ- సేల్స్
5. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎంఈ- సేల్స్- ఎల్ఏపీ/ అన్‌సెక్యూర్డ్ బిజినెస్ లోన్స్
6. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎంఈ- సేల్స్ సీవీ/సీఎంఈ లోన్స్
7. సీనియర్ మేనేజర్ ఎంఎస్ఎంఈ- సేల్స్
8. సీనియర్ మేనేజర్ ఎంఎస్ఎంఈ- సేల్స్- ఎల్ఏపీ/ అన్‌సెక్యూర్డ్ బిజినెస్ లోన్స్
9. సీనియర్ మేనేజర్ ఎంఎస్ఎంఈ- సేల్స్ సీవీ/సీఎంఈ లోన్స్
10. సీనియర్ మేనేజర్ ఎంఎస్ఎంఈ- సేల్స్ ఫారెక్స్ (ఎక్స్‌పోర్ట్/ ఇంపోర్ట్ బిజినెస్)
11. మేనేజర్ ఎంఎస్ఎంఈ- సేల్స్

అర్హత: సంబంధిత విభాగంలో గ్రాడ్యుయేషన్, పీజీ, డిప్లొమాతోపాటు పని అనుభవం.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 11.05.2023.

వెబ్‌సైట్: https://www.bankofbaroda.in/

బ్యాంక్ ఆఫ్ బరోడాలో స్పెషలిస్ట్ ఆఫీసర్లు

బ్యాంక్ ఆఫ్ బరోడా.. సీ అండ్ ఐసీ విభాగంలో 157 వివిధ రెగ్యులర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- రిలేషన్‌షిప్ మేనేజర్: 66
- క్రెడిట్ అనలిస్ట్: 74
- ఫారెక్స్ అక్విజిషన్, రిలేషన్‌షిప్ మేనేజర్: 17

అర్హత: సంబంధిత విభాగంలో గ్రాడ్యుయేషన్, పీజీ, డిప్లొమాతో పాటు పని అనుభవం.

ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, సైకోమెట్రిక్ టెస్ట్, గ్రూప్ డిస్కుషన్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 17.05.2023.

వెబ్‌సైట్: https://www.bankofbaroda.in/

ఇస్రోలో సైంటిస్ట్/ ఇంజినీర్‌లు ...

ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ సెంటర్స్, ఇస్రో సెంట్రలైజ్డ్ రిక్రూట్‌మెంట్ బోర్డ్.. దేశవ్యాప్తంగా ఉన్న ఇస్రో కేంద్రాలు/ యూనిట్‌లలో 65 సైంటిస్ట్/ ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- సైంటిస్ట్/ ఇంజినీర్ 'ఎస్‌సీ' (సివిల్): 39
- సైంటిస్ట్/ ఇంజినీర్ 'ఎస్‌సీ' (ఎలక్ట్రికల్): 14
- సైంటిస్ట్/ ఇంజినీర్ 'ఎస్‌సీ' (రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్): 09
- సైంటిస్ట్/ ఇంజినీర్ 'ఎస్‌సీ' (ఆర్కిటెక్చర్): 01
- సైంటిస్ట్/ ఇంజినీర్ 'ఎస్‌సీ' (సివిల్)- అటానమస్ బాడీ- పీఆర్ఎల్: 01
- సైంటిస్ట్/ ఇంజినీర్ 'ఎస్‌సీ' (ఆర్కిటెక్చర్)- అటానమస్ బాడీ- పీఆర్ఎల్: 01

విభాగాలు: సివిల్, ఎలక్ట్రికల్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్, ఆర్కిటెక్చర్.

అర్హత: కనీసం 65% మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, బీఆర్క్.

వయసు: 24.05.2023 నాటికి 28 సంవత్సరాలు మించకూడదు.

దరఖాస్తు రుసుము: రూ.250.

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: 24.05.2023.

ఫీజు చెల్లింపునకు చివరి తేదీ: 26.05.2023.

వెబ్‌సైట్: https://www.isro.gov.in/ICRB_Recruitment6.html

వాక్-ఇన్స్

ఎయిమ్స్-కళ్యాణిలో సీనియర్ రెసిడెంట్‌లు

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)- కళ్యాణి 153 సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: కార్డియోథొరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జరీ, బయోకెమిస్ట్రీ, డెర్మటాలజీ, ఎండోక్రినాలజీ, జనరల్ మెడిసిన్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, న్యూరాలజీ, నెఫ్రాలజీ, నియోనాటాలజీ, పీడియాట్రిక్ సర్జరీ, పాథాలజీ, పల్మనరీ మెడిసిన్, రేడియాలజీ, సర్జికల్ ఆంకాలజీ తదితరాలు.

అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ/ ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ/ ఎండీఎస్.

వయసు: 45 ఏళ్లు మించకూడదు.

ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

ఇంటర్వ్యూ వేదిక: Administrative Building, 1/~t, Floor, Committee Room of AIIMS, Kalyani, Pin - 741245.

దరఖాస్తు ఫీజు: రూ.1000.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 13.05.2023.

వెబ్‌సైట్: https://aiimskalyani.edu.in/recruitments/

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలుఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ - 501 512 edc@eenadu.in

భద్రతా బలగంలో దళపతి అవుతారా!

సీఏపీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పోస్టులు

పట్టభద్రులు పోటీ పడే ముఖ్యమైన ఉద్యోగాల్లో సీఏపీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పోస్టులు ముందు వరుసలో ఉంటాయి. ఈ నియామకాలు యూపీఎస్‌సీ ఆధ్వర్యంలో జరుగుతాయి. దాదాపు ఏటా వీటి భర్తీకి ప్రకటన వెలువడుతుంది. పరీక్ష, ఫిజికల్ టెస్టులు, ఇంటర్వ్యూల్లో చూపిన ప్రతిభతో అవకాశం కల్పిస్తారు. తాజాగా 322 పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడింది. వాటికి ఎలా సన్నద్ధం కావాలో చూద్దామా?

అసిస్టెంట్ కమాండెంట్ అంటే డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్‌పీ), అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)తో సమాన హోదా ఉద్యోగం. ఎంపికైనవారు అంతర్గత భద్రత ప్రధాన లక్ష్యంగా సాయుధ బలగాలైన.. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్ ఫోర్సు (సీఆర్‌పీఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సు (సీఐఎస్ఎఫ్), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్సు (ఐటీబీపీ), సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ)లో విధులు నిర్వహిస్తారు. వీరికి గ్రూప్-ఎ గెజిటెడ్ ఆఫీసర్ హోదా దక్కుతుంది.

విధుల సంగతి?

సీఏపీఎఫ్‌కు ఎంపికైనవారికి సంబంధిత విభాగానికి చెందిన కేంద్రాల్లో ఏడాది పాటు శిక్షణ నిర్వహిస్తారు. విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నవారు ఆ విభాగంలో సేవలు అందిస్తారు. వీరు ప్రధానంగా దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన కార్యకలాపాల్లో పాలు పంచుకుంటారు. ప్రమాదం ఉన్నచోట ప్రత్యక్షమవుతారు. అవసరమైనచోట ఎన్నికల విధులను సైతం నిర్వర్తిస్తారు. సరిహద్దుల్లో జరుగుతోన్న అభివృద్ధి కార్యక్రమాల్లోనూ భాగమవుతారు. వీరికి రూ.56,100 (లెవెల్ 10) మూలవేతనం లభిస్తుంది. డీఏ, హెచ్ఆర్ఏ, అలవెన్సులు కలిపి మొదటి నెల నుంచే సుమారు రూ.లక్షకు పైగా జీతం అందుకోవచ్చు. నిర్ణీత వ్యవధుల్లో పదోన్నతులు పొందవచ్చు. భవిష్యత్తులో సంబంధిత విభాగానికి ప్రధానాధికారీ కావచ్చు.

పరీక్షలో...

రెండు పేపర్లు ఉంటాయి. వీటిలో పేపర్-1కు 250 మార్కులు. పరీక్ష వ్యవధి 2 గంటలు. జనరల్ ఎబిలిటీ అండ్ ఇంటెలిజెన్స్ అంశాల నుంచి 125 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకూ 2 మార్కులు. రుణాత్మక మార్కులు ఉన్నాయి. తప్పుగా గుర్తించిన ప్రతి జవాబుకూ మూడో వంతు మార్కులు తగ్గిస్తారు. పేపర్ 2 మొత్తం 200 మార్కులకు డిస్క్రిప్టివ్‌లో ఉంటుంది. వ్యవధి 3 గంటలు. ఇందులో జనరల్ స్టడీస్, ఎస్సే, కాంప్రహెన్షన్‌ల నుంచి ప్రశ్నలు అడుగుతారు. పేపర్-1లో అర్హత సాధిస్తేనే పేపర్-2 మూల్యాంకనం చేస్తారు. పేపర్-2లో కనీసం 25 శాతం అంటే 50 మార్కులు పొందడం తప్పనిసరి. ఇలా అర్హత పొందినవారి జాబితా నుంచి మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం కొంత మందిని ఎంపికచేసి, ఫిజికల్ టెస్టులు నిర్వహిస్తారు.

ఫిజికల్ టెస్టులు..

పురుషులకు.. కనీసం 165 సెం.మీ. ఎత్తు, 50 కి.గ్రా. బరువు, 81 సెం.మీ. ఛాతీ విస్తీర్ణం ఉండాలి. ఊపిరి పీల్చిన తర్వాత 5 సెం.మీ. పెరగాలి. మహిళలు 157 సెం.మీ. ఎత్తు, 46 కి.గ్రా. బరువు తప్పనిసరి. వంద మీటర్ల దూరాన్ని పురుషులు 16, మహిళలు 18 సెకన్లలో పూర్తిచేయాలి. అనంతరం 800 మీటర్ల దూరాన్ని పురుషులు 3 నిమిషాల 45 సెకన్లలో, మహిళలు 4 నిమిషాల 45 సెకన్లలో చేరుకోవాలి. లాంగ్ జంప్‌లో పురుషులు మూడు ప్రయత్నాల్లో కనీసం ఒకసారి 3.5 మీటర్లు, మహిళలు 3 మీటర్లు దూరం దూకాలి. షాట్‌పుట్‌లో 7.26 కి.గ్రా. గుండు/దిమ్మను పురుషులు 4.5 మీటర్ల దూరానికి మూడు ప్రయత్నాల్లో ఒకసారైనా విసరాలి. మహిళలకు దీన్ని మినహాయించారు.

ఇంటర్వ్యూ

ఫిజికల్ టెస్టుల్లో అర్హత సాధించినవారికి మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులోనూ విజయవంతమైతే ముఖాముఖీకి పిలుస్తారు. దీనికి 150 మార్కులు. రాత పరీక్ష, ఇంటర్వ్యూలో సాధించిన మార్కుల మెరిట్, రిజర్వేషన్లు అనుసరించి, తుది నియామకాలు ఖరారు చేస్తారు.

ప్రశ్నలిలా..

పేపర్ 1: ఆరు అంశాల్లో అభ్యర్థి సమర్థతను పరీక్షిస్తారు. మెంటల్ ఎబిలిటీలో.. రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (న్యూమరికల్ ఎబిలిటీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్) ప్రశ్నలు వస్తాయి. జనరల్ సైన్స్‌లో.. దైనందిన జీవితంతో ముడిపడే ప్రశ్నలు అడుగుతారు. ఇందులో ఐటీ, బయోటెక్నాలజీ, పర్యావరణం అంశాలకు ప్రాధాన్యం ఉంటుంది. వర్తమాన సంఘటనల విభాగంలో.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం సంతరించుకున్న వివిధ అంశాలను చదువుకోవాలి. ఇందులో భాగంగా నాగరికత, కళలు, సాహిత్యం, క్రీడలు, పాలనా విభాగాలు, వర్తకం, పరిశ్రమలు, ప్రపంచీకరణ...మొదలైనవాటికి ప్రాధాన్యం. మరో విభాగం ఇండియన్ పాలిటీ అండ్ ఎకానమీలో.. దేశ రాజకీయ వ్యవస్థ, భారత రాజ్యాంగం, సామాజిక వ్యవస్థ, ప్రజా పరిపాలన భారత ఆర్థిక పురోగతి, ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రతా సమస్యలు; మానవ హక్కులు, వాటి సూచికలు మొదలైనవాటిపై ప్రశ్నలు వస్తాయి. భారతదేశ చరిత్ర విభాగం నుంచి.. సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలతో ముడిపడే అంశాలను ప్రశ్నిస్తారు. అలాగే జాతీయవాదం, స్వాతంత్ర్యోద్యమం సంఘటనలకు సంబంధించిన ప్రశ్నలూ అడుగుతారు. భూగోళశాస్త్రంలో.. భౌతిక, సామాజిక, ఆర్థిక అంశాలకు సంబంధించిన జాతీయ, ప్రపంచ సంఘటనలకు ప్రాధాన్యముంది.

పేపర్ 2: ఇందులో రెండు భాగాలు. పార్ట్-ఏలో వ్యాసాలపై ప్రశ్నలు వస్తాయి. వీటికి 80 మార్కులు. ఇంగ్లిష్ లేదా హిందీలో సమాధానం రాయాలి. ఇందులో భాగంగా ఆధునిక భారత దేశ చరిత్రలో స్వాతంత్ర్యోద్యమం, జాగ్రఫీ, పాలిటీ, ఎకానమీ, భద్రత, మానవ హక్కులకు సంబంధించిన సంఘటనలు, ఎనలిటికల్ ఎబిలిటీ మొదలైన ప్రశ్నలు వస్తాయి. పార్ట్-బీలో అభ్యర్థి ఆంగ్ల నైపుణ్యాలను పరీక్షిస్తారు. కాంప్రహెన్షన్, ప్రెసీ, లాంగ్వేజ్ స్కిల్స్ నుంచి 120 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి. ఈ విభాగానికి మొత్తం ఆంగ్లంలోనే జవాబులు రాయాలి.

> దేశ రక్షణ, భద్రతపై ఆసక్తి, యూనిఫారం ఉద్యోగాలపై ప్రత్యేక అభిమానం ఉన్నవారు సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్)ల్లో అసిస్టెంట్ కమాండెంట్స్ (ఏసీ) పోస్టులకు ప్రయత్నించవచ్చు. సివిల్స్‌లో ఐపీఎస్‌కు ఎంపికైనవారితో సమాన స్థాయి ఉన్న పోస్టులివి. పాతికేళ్లలోపు వయసున్న గ్రాడ్యుయేట్లంతా పోటీపడవచ్చు. మహిళలకూ అవకాశం ఉంది.

సన్నద్ధత

సివిల్స్, గ్రూప్-1లకు ఇప్పటికే సన్నద్ధమవుతున్నవారు ఈ పరీక్షను సులువుగానే ఎదుర్కోవచ్చు. తాజా అభ్యర్థులూ ప్రణాళికతో సన్నద్ధమైతే విజయాన్ని అందుకోవచ్చు.

- ముందుగా ప్రాథమికాంశాలపై పట్టు సాధించాలి. అధ్యయనం వీటి నుంచే ప్రారంభించాలి. ఇందుకోసం.. హిస్టరీ, పాలిటీ, ఎకానమీ, జాగ్రఫీ, జనరల్ సైన్స్ అంశాలను ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలతో పూర్తిచేసుకోవచ్చు. ఈ సబ్జెక్టుల్లో 8 నుంచి 12 తరగతుల్లోని ముఖ్యాంశాలను బాగా చదవాలి.
- సీఏపీఎఫ్(ఏసీ) పాత ప్రశ్నపత్రాలు యూపీఎస్‌సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. వాటిని శ్రద్ధగా పరిశీలించాలి. ఏ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి, వాటి స్థాయి, అంశాలవారీ ప్రాధాన్యం.. వీటిని గమనించి అందుకు అనుగుణంగా సన్నద్ధతను మలచుకోవాలి.
- వర్తమాన అంశాలకు ప్రాధాన్యం ఉంది. ఈ విభాగంలో అధిక మార్కులకు.. ఏదైనా దినపత్రికను అనుసరించాలి. చదువుతున్నప్పుడే ముఖ్యాంశాలు నోట్సు రాసుకోవాలి. గత ఏడాది ఆగస్టు నుంచి జరుగుతోన్న ముఖ్య పరిణామాలపై దృష్టి సారించాలి. అవార్డులు, నియామకాలు, నివేదికలు, రచనలు, సంఘటనలు, వార్తల్లో వ్యక్తులు, భద్రతపరమైన అంశాలను గుర్తుంచుకోవాలి.
- జనరల్ స్టడీస్, ఎస్సే, కాంప్రహెన్షన్ పేపర్ పూర్తిగా డిస్క్రిప్టివ్. అందువల్ల రాయడాన్ని అలవాటు చేసుకోవాలి. అలాగే బాగా రాయడానికి సమకాలీన అంశాలపై పట్టు పెంచుకోవడం ముఖ్యం. ఈ విభాగంలోని పలు ప్రశ్నలు తాజా పరిణామాల ఆధారంగా వస్తున్నాయి. అందువల్ల పత్రికల్లో వచ్చిన నిపుణుల అభిప్రాయాలు, గుర్తింపు పొందిన సంస్థలు విడుదలచేసిన నివేదికలు బాగా చదవాలి.
- పరీక్షకు ముందు కనీసం పది మాక్ టెస్టులు రాయాలి. వాటి ఫలితాలను విశ్లేషించుకుని సన్నద్ధతను కొనసాగించాలి.
- పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్‌ల్లో అర్హత పొందడానికి ఇప్పటి నుంచే సాధన ప్రారంభించాలి.

గమనించండి!

ఖాళీలు: బీఎస్ఎఫ్ 86, సీఆర్‌పీఎఫ్ 55, సీఐఎస్ఎఫ్ 91, ఐటీబీపీ 60, ఎస్ఎస్‌బీ 30. మొత్తం 322.

అర్హత: ఏదైనా డిగ్రీ

వయసు: ఆగస్టు 1, 2023 నాటికి కనిష్ఠం 20 గరిష్ఠం 25 ఏళ్లు. ఆగస్టు 2, 1998 - ఆగస్టు 1, 2003 మధ్య జన్మించినవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ: మే 16 సాయంత్రం 6 వరకు

దరఖాస్తు ఫీజు: మహిళలు, ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు. మిగిలినవారికి రూ.200

పరీక్ష తేదీ: ఆగస్టు 6

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతి.

వెబ్‌సైట్: https://upsc.gov.in

ఇస్లామిక్ స్టడీస్ చదివితే?

ఇస్లామిక్ స్టడీస్‌లో బి.ఎ. కోర్సు ఏ యూనివర్సిటీల్లో ఉంది? దీంతో ఉన్నత విద్యా, ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయి? స్కాలర్‌షిప్ సౌకర్యం ఉంటుందా? – అబ్దుల్ హమీద్

■ ఇస్లామిక్ స్టడీస్‌లో బి.ఎ. కోర్సు అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ అలీఘర్, జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ దిల్లీ, జామియా హందర్డ్ యూనివర్సిటీ దిల్లీ, అలియా యూనివర్సిటీ, మౌలానా ఆజాద్ కాలేజ్ - కోల్‌కతా, బీఎస్ అబ్దుర్ రహమాన్ క్రెసెంట్ యూనివర్సిటీ చెన్నైల్లో అందుబాటులో ఉంది. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (హైదరాబాద్) ఇస్లామిక్ స్టడీస్‌లో బి.ఎ. కోర్సును దూరవిద్యలో అందిస్తోంది. బి.ఎ. ఇస్లామిక్ స్టడీస్ తరువాత ఎంఏ ఇస్లామిక్ స్టడీస్ చదివే అవకాశం ఉంది. ఎంబీఏ ఇస్లామిక్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ కూడా చదవొచ్చు. ఇవే కాకుండా- బి.ఎ. డిగ్రీ అర్హతతో చదివే పీజీ కోర్సులన్నిటికీ అర్హులవుతారు.

బి.ఎ. తరువాత బీఈడీ చేసి ఉపాధ్యాయులుగా, ఎంఏతో కళాశాలలో అధ్యాపకులుగా, పీహెచ్‌డీ చేసి యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా స్థిరపడవచ్చు. డిగ్రీ తరువాత జర్నలిజం చేసి జర్నలిస్టులుగా చేరవచ్చు. డిగ్రీ అర్హత ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నింటికీ దరఖాస్తు చేసుకోవచ్చు. వీటితో పాటు అనువాదకులుగానూ పనిచేయవచ్చు. కేంద్రప్రభుత్వ మైనారిటీస్ అఫైర్స్ మంత్రిత్వశాఖ 'మోమా' స్కాలర్‌షిప్, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీ విద్యార్థులకు ఇచ్చే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, వివిధ యూనివర్సిటీలు అందించే మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

త్రిశా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

మార్కెటింగ్
సంస్థ: మాస్టర్స్ బడ్డీ
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: మే 18
అర్హతలు: ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్ నైపుణ్యం
☛ internshala.com/i/3343fd

క్యాప్షనింగ్
సంస్థ: బ్లాక్స్‌ఆఫ్
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: మే 18
అర్హతలు: అమెరికన్ ఇంగ్లిష్, బ్రిటిష్ ఇంగ్లిష్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ట్రాన్స్క్రిప్షన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c22f40

బిజినెస్ డెవలప్‌మెంట్
సంస్థ: హ్యాపీమైండ్
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: మే 18
అర్హతలు: బిజినెస్ డెవలప్‌మెంట్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/80dc74

సోషల్ మీడియా మార్కెటింగ్
సంస్థ: దిశ స్కిల్ ట్రైనింగ్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: మే 18
అర్హతలు: ఇంగ్లిష్ రాయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/8f7488

టెలికాలింగ్
సంస్థ: లీడ్ మైన్స్ మీడియా
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: మే 18
అర్హతలు: ఇంగ్లిష్, గుజరాతీ, మరాఠీ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/69a24a

ఇంజినీరింగ్ డిజైన్
సంస్థ: మ్యాక్స్‌మాక్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: మే 18
అర్హతలు: ఆటోక్యాడ్, కేటియా, పీసీబీ డిజైన్, పీసీబీ సోల్డరింగ్, పీటీసీ క్రియో నైపుణ్యాలు
☛ internshala.com/i/22cd70

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: ఎంబెడ్‌టెక్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.2,500
దరఖాస్తు గడువు: మే 18
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం, ఫేస్‌బుక్ మార్కెటింగ్, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c57a52

హైదరాబాద్, పుణె, సూరత్‌లలో

ఎడ్యుకేషన్ కౌన్సెలింగ్
సంస్థ: మోక్ష్
స్టైపెండ్: నెలకు రూ.10,000-20,000
దరఖాస్తు గడువు: మే 18
అర్హతలు: క్లయింట్ రిలేషన్‌షిప్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/ba23be

హైదరాబాద్‌లో

ఇండస్ట్రియల్ డిజైన్ ఇంజినీరింగ్
సంస్థ: టెకొల్యూషన్
స్టైపెండ్: నెలకు రూ.15,000-20,000
దరఖాస్తు గడువు: మే 18
అర్హతలు: ఇండస్ట్రియల్ డిజైన్ ఇంజినీరింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/1ca6ae

ఐటీ సేల్స్ అండ్ మార్కెటింగ్
సంస్థ: ఇన్‌క్రెసాల్ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: మే 18
అర్హతలు: ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్, సేల్స్ అండ్ మార్కెటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/0201b5

నలందలో.. పీజీ, పీహెచ్‌డీ

Nālandā UNIVERSITY

జాతీయ ప్రాధాన్య సంస్థ హోదా ఉన్న విశ్వవిద్యాలయం నలంద. బిహార్‌లోని రాజ్‌గిరీలో స్థాపించిన ఈ సంస్థలో పీజీ, పీహెచ్‌డీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులు అందిస్తున్నారు. వీటిలో ప్రవేశాలకు ప్రకటన వెలువడింది. భారత్‌తోపాటు 18 భాగస్వామ్య దేశాలకు చెందిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నారు. కోర్సులన్నీ ప్రపంచ దృక్పథంతో, ఆసియా ఖండాన్ని దృష్టిలో పెట్టుకుని అందిస్తున్నారు!

కోర్సులు

ఎంఏ: బుద్ధిస్ట్ స్టడీస్, ఫిలాసఫీ అండ్ కంపారిటివ్ రెలిజియన్, హిందూ స్టడీస్ (సనాతన ధర్మ), హిస్టారికల్ స్టడీస్, వరల్డ్ లిటరేచర్ ఇన్ ఇంగ్లిష్.

ఎంబీఏ: సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్

ఎమ్మెస్సీ: ఎకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్

పీహెచ్‌డీ: ఎకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్ స్టడీస్, బుద్ధిస్ట్ స్టడీస్, ఫిలాసఫీ అండ్ కంపారిటివ్ రెలిజియన్, హిందూ స్టడీస్ (సనాతన ధర్మ), హిస్టారికల్ స్టడీస్, వరల్డ్ లిటరేచర్ ఇన్ ఇంగ్లిష్.

అర్హత

కనీసం 55 శాతం మార్కులతో ఏదైనా యూజీ విద్యార్హతతో పీజీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో విద్యార్థి గరిష్ఠంగా రెండు కోర్సులకే పోటీపడవచ్చు. ఎంబీఏకు క్యాట్/ఎక్స్ఏటీ/మ్యాట్ ఎందులోనైనా 70 పర్సంటైల్ తప్పనిసరి. పీహెచ్‌డీకి సంబంధిత విభాగాల్లో 65 శాతం మార్కులతో పీజీ పూర్తవ్వాలి.

డిప్లొమా, సర్టిఫికెట్

ఈ సంస్థ స్వల్పకాల వ్యవధితో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులనూ అందిస్తోంది.

డిప్లొమా: ఇంగ్లిష్, కొరియన్, పాళీ, సంస్కృతం, యోగా. వ్యవధి ఏడాది. కోర్సు ఫీజు రూ.వెయ్యి. వారంలో మూడు రోజులు తరగతులుంటాయి.

సర్టిఫికెట్: